క్లుప్తంగా

భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భోజనశాల నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన మొరిశెట్టి వెంకటరమణారావు, ఉషారాణి దంపతులు రూ.25వేల విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, సభ్యులు పసుపులేటి భిక్షం, బి.మహేష్, బి.ఉపేందర్, ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ పాల్గొన్నారు.

నర్సరీలకు విత్తనాలు పంపిణీ

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లోని ఏర్పాటు చేసిన నర్సరీలకు సోమవారం ఉపాధిహామీ ఏపీఓ నిర్మల విత్తనాలు పంపిణీ చేశారు. నర్సరీల్లో ఏర్పాటు చేసిన మట్టి బ్యాగ్స్‌లో తక్షణమే విత్తనాలు నాటాలని గ్రామ కార్యదర్శులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మాధవి, టీఏలు స్రవంతి, గిరిప్రసాద్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్ : మిర్యాలగూడలో ఈనెల 28న జరిగిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం వీవీ వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ బాలికల విభాగం కోకో, త్రో బాల్ పోటీల్లో ప్రథమ బహుమతిని, సీనియర్ బాలుర విభాగం కబడ్డీ , ఖోఖో పోటీల్లో ద్వితీయ బహుమతి పొందినట్లు ఆయన తెలిపారు. చెస్ సీనియర్ బాలికల, జూనియర్ బాలుర విభాగంలో మొదటి బహుమతిని, జూనియర్ బాల, బాలికల 100మీటర్లు విభాగాల్లో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఈనెల 29న నిర్వహించిన ఏషియన్ ఇంటర్నేషనల్ చోటా ఖాన్ కరాటే పోటీల్లో పాఠశాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థులు ఐ యువంత్, డి నాగ సహస్ర, అమరేశ్వర్ గోల్డ్ మెడలను సాధించగా ముగ్గురు సిల్వర్, మరో ఇద్దరూ కాంస్య పథకాలను గెలుచుకున్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని సీతారాంపురం, లింగగిరి గ్రామాల్లోని బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ యూత్ ప్రధానార్యదర్శి కడియాలమేష్, ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, వెంగళ్రావు, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, సీతరాములు, వెంకటమ్మ, సం.ఈవ రావు, కిరణ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ లబ్ధిదారులకు సోమవారం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కడపు జ్యోతి, గురువయ్య, జాన్‌ఖాన్, వీరస్వామి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.50లక్షలు చెల్లించాలి

హుజూర్‌నగర్ : గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు రూ 50 లక్షలు, ఉద్యోగం కల్పించాలని మఠంపల్లి జెడ్పీటీసీ జగన్ నాయక్, మాజీ ఎంపీపీ కొండా నాయక్‌లు కోరారు. సోమవారం గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో ప్రమాదంలో మృతి చెందిన ఎం సైదులు, ఆర్ సాయి మతదేహాలను హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌లో మార్చురీలో సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ రాథోడ్, నాయకులు తులసి రామ్, నాగు, రంగా పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్స్, ఐడీ కార్డుల పంపిణీ



విద్యార్థులకు టై, బెల్ట్స్, ఐడీకార్డులు పంపిణీ చేస్తున్న దాతలు

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామంలోని అంబేద్కర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు దాతల సాయంతో ఉచితంగా టై, బెల్ట్స్, ఐడీ కార్డ్స్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఎస్ఐ భాస్కర్ రవి, పాఠశాల హెచ్‌ఎం పిల్లుట్ల రాంమూర్తి కుమారుడు ఎస్ఐ అఖిల్ సంయుక్తంగా టై, బెల్ట్స్, ఐడీ కార్డ్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జానకీ కృష్ణారావు, సర్పంచ్ గంగా లింగయ్య, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ వేర్పుల రాజేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రావు, పాఠశాల హెచ్‌ఎమ్ రామూర్తి, సహా ఉపాధ్యాయులు ధనలక్ష్మి, స్నేహలత, కోటేశ్వరరావు, అశోక్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, భాస్కర్ విజయ్ పాల్గొన్నారు.

మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి

హుజూర్‌నగర్ : మహాత్మా గాంధీ వర్ధంతిని సోమవారం హుజూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి వెంకటనరసింహారావు, వర్తక సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ బాబు, ఆవోపా హనుమంతురావు, ఓరుగంటి నాగేశ్వరరావు, వెంకయ్య, గజ్జి ప్రభాకర్ రావు వాసవి క్లబ్ సభ్యులు రవికుమార్, రామకష్ణ, గోపి, వెంకయ్య, నాగేశ్వరరావు, హనుమంతరావు, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, అనంత రాములు, రామ్, నరేష్, సుజాత, పద్మావతి, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని గాంధీ పార్కు స్థలంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జలీల్, నాయకులు భోనగిరి ఉపేందర్, వందనపు మోహన్ రావు, సూరిబాబు, కోటిరెడ్డి, అప్పారావు, దివ్వెల శ్రీను, కృష్ణమూర్తి, మోసిన్, సుదీర్, దున్నా శ్రీను, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, శివకృష్ణ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : జాతీపిత మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం నేరేడుచర్లలో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడల్లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక శివాని స్కూల్‌లో విద్యార్థులకు పరుగు పందెం పోటీలను నిర్వహించి బహుతుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ, వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, కోటేశ్వర్‌రావు, సంధ్యా, నాయకులు అశోక్, రమేష్, వాసంతి, శ్రీనివాస్‌రావు, మహాలక్ష్మి, రమేష్, గోపాలకృష్ణ, నటరాజ్, సైదయ్య, శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, హరిప్రసాద్, అమరలింగం, కొణతం సీతారాంరెడ్డి, ధనుంజయ నాయుడు, సూర్యనారయణరెడ్డి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంఎం యాదవ్, సోములుగౌడ్, నరసమ్మ, గురువయ్య, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆదిరెడ్డి, క్రిష్ణారెడ్డి, షబ్బీర్, సలాం, తదితరులు పాల్గొన్నారు.



వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు, వాసవీక్లబ్ సభ్యులు

మహాత్ముడి పోరాటం మరువలేనిది

మునగాల : అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సరమయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ చేసిన పోరాటం మరువలేనిదని మండల ఆర్యవైశ్య ప్రముఖులు నల్లపాటి శ్రీనివాస్ తెలిపారు. గాంధీ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, జిల్లా వైస్ గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి , ప్రధాన కార్యదర్శి కిశోర్, కోశాధికారి రామారావు, గ్రామసర్పంచ్ ఉపేందర్, వాసవీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు ప్రసాద్, బాబురావు, , ప్రసాద్ పాల్గొన్నారు.



నడిగూడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో..



మఠంపల్లిలో..

కోదాడ అభివృద్ధికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : మౌలిక వసతులను మెరుగుపరిచి కోదాడ పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని1, 2, 35వ వార్డుల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 35 వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. పనులు సత్వరంగా, నాణ్యతగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, వైస చైర్మన్ వెంపటి పద్మ పలువురు కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మెప్మా , వీఓఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మెప్మా, వీఓఏల సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మెప్మా , వీఓఏల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మెప్మా, వీఓఏలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.



కోదాడ : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండ దక్షిణ భారత అజ్మీర్‌గా పేరుగాంచిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాబ్ ఉర్సు అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి ఉర్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా మసీద్‌లు, ఈద్గాలు, ఖబరస్థాన్‌ల అభివృద్ధి, నిర్వాహణకు నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, ఉర్సు అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ ఆసిఫ్అలీ, ఇంతియాజ్ అలీ, ఫయాజ్ అలీ, మత పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత



అల్పాహారాన్ని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ పీడీజీ ముడుంబై రామానుజాచార్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పెంచికల్‌దిన్న కాంప్లెక్స్ పాఠశాలలో దాతల సహకారంతో పదోతరగతి విద్యార్థులకు సోమవారం అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ పీడీజీ ముడుంబై రామానుజాచార్యులు మాట్లాడారు. అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన పోరెడ్డి శ్రీరాంరెడ్డికి, మేడారం జెడ్పీహెచ్‌ఎస్‌కు సహకారం అందించిన రాచకొండ శ్రీనివాసరావు, పెంచికల్‌దిన్న, దాసారం జెడ్పీహెచ్‌ఎస్‌కు సహకారం అందించిన పాలగాని సీతారాములును లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, రీజినల్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ చైర్మన్లు, సుందర్ నాగయ్య, బట్టు మధు, సభ్యులు సుంకరి కాంతికుమార్, చల్లా ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు సైదానాయక్, రాఘవారెడ్డి, అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు జానయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మునగాల : మండలంలోని కలకోవలకు చెందిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిక పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మండవ వినోద్, సురభి ప్రసాద్, కొంపెల్లి భిక్షం, అమరగాని మల్లయ్య, కొంపెల్లి శ్రీనుతో పాటు పది కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరినట్లు బీఆర్‌ఎస్ మండల నాయకులు కొంపెల్లి వీరబాబు, గన్నా నర్సింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు చిర్రా శ్రీనివాస్, అమరగాని వీరభద్రం, మునగలేటి తిర్పయ్య, దొంతగాని సుధాకర్, మునగలేటి వీరబాబు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల పరిధిలోని పాలారం తండా నుంచి సుమారు 12 కుటుంబాలు సోమవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, సంతోష్, వెంకన్న, నాగులు, రాంబాబు, గోరియా, రత్యా, పంతులు, బాలాజి, స్వామి, నాగులు, రాంబాబు, నవీన్, సురేఖ, తదితరలు పాల్గొన్నారు.



మునగాల : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో ఆదివారం ప్రమాదవశాత్తు సుమారు రూ.లక్ష విలువగల వరిగడ్డి వాము దగ్ధమైన ఘటనలో బాధితుడికి ప్రభుత్వం నుంచి బాధితుడుకి నష్టపరిహారం అందించాలని మంగళవారం పలువురు సీపీఎం నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ జి. కృష్ణా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన సన్నకారు రైతు గ్రామంలో పది ఎకరాలకు సంబంధించిన వరిగడ్డిని కొనుగోలు చేశాడని, ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయి తీవ్రంగా నష్టపోయాడని తెలిపారు. వెంటనే బాధితుడికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అనంతరం వారు కాలిపోయిన గడ్డివామును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు గడ్డం సైదులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దేవరం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

కోదాడరూరల్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వర ప్రసాద్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం మండలంలోని గుడిబండాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడారు. దీంతో పాటుగా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అలాగే కాపుగల్లులో రాహుల్‌గాంధీ యాత్రముగింపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు సైదులు, ఎరగాని లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, ఖాజా, పులి రాజారావు, నాగయ్య, సురేష్, శ్రీను, ప్రసాద్‌రెడ్డి కాపుగల్లు గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, ముత్తవరపు వీరయ్య, శ్రీను, సీతారాములు, సుధాకర్, శైలజ, రాదాకృష్ణ, రామారావు, కృష్ణయ్య ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతాడని డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని గోపాలపురంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఇతరులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యకరమంలో ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్ దొంగరి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు, బ్రహ్మం, వీరబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో గల శివాలయంలోని శ్రీశంభులింగేశ్వరస్వామికి భారత్ జోడో యాత్ర విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీసర్పంచ్ కాశయ్య, వెంకట్‌రెడ్డి, గురవయ్య, నాగయ్య, నాగులు, రామయ్యచారి, మహేష్‌చారి, తదితరులున్నారు.



కోదాడ రూరల్ : రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

పేదల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి చంద్రారెడ్డి

మోతె : పేద ప్రజలు అభ్యున్నతికి ఎడమ చంద్రారెడ్డి పాటుపడ్డారని, ఆయన ఆశయ సాధనకు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన ఎడమ చంద్రారెడ్డి 33వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజాపోరాటాలు నిర్వహించారన్నారు. అనంతరం పేదలకు బియ్యం, నగదు, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఏసు, కాంపాటి శ్రీను, ఎడమ పద్మ, కాంపాటి జానయ్య, బూడిద లింగయ్య, కొక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, గురిజాగ నాగయ్య, ఇండ్ల వెంకన్న, దోసపాటి శ్రీను, బొర్రాజు వెంకన్న, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాల వేస్తున్న మట్టిపల్లి సైదులు, తదితరులు

చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలి

హుజూర్‌నగర్ : మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ, కస్తూరిబా విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముడు కలలు గన్న రోజులు రావాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పట్టపగలు కూడా మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. మహిళలపై అత్యాచారాలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కోరారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు ఎం జానకి, కె జ్యోతి, ఎం పద్మ, సీహెచ్ వెంకటమ్మ, పి వీణ, సారిక, సుగుణ, కోటి, సైదమ్మ, అంజలి, సీతామహాలక్ష్మీ, నాగమణి పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దేవరం మల్లీశ్వరి

అధికారమే లక్ష్యంగా పని చేయాలి

కోదాడ : వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని బీజేపి నాయకులు కోరారు. సోమవారం కోదాడలో బీజేపి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు హాజరైన జిల్లా, రాష్ట్ర నాయకులు మాట్లాడారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన ప్రచారం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రజనికుమారి, రామచంద్రయ్య, యశ్వంత్, నారాయణ, వెంకట్రామయ్య, సాయిబాబా, శైలేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

రైస్‌మిల్లు కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ అవసరం



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న నాగన్న

హుజూర్‌నగర్ : రైస్‌మిల్ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ అవసరమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లో పారబాయిల్డ్ రైస్‌మిల్లు డ్రైవర్ల గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. యాజమాన్యాలకు కార్మికులకు మధ్య జరిగిన రెండేళ్ల ఒప్పందం ముగిసిందని ఆయన తెలిపారు. మధ్యలో ఒక దఫా చర్చలు జరిపినా కొలిక్కి రాలేదని, తక్షణమే కార్మికుల వేతన అలవెన్స్, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు శీతల రోశపతి, బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పి ఉపేందర్, సీఐటీయూ నాయకులు సీహెచ్ పర్వతాలు, నాయకులు బి గురవయ్య, ఎస్ జానయ్య, ఎ కోటేశ్వరావు, సీహెచ్ మల్లయ్య, రాము, ముక్కంటి, లాలయ్య, రామయ్య, రామారావు, సైదులు, లింగయ్య, తిరపయ్య కనకయ్య రాములు బోస్ తదితరులు పాల్గొన్నారు .

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం



బోడబండతండాలో గ్రామదేవతలకు బోనాలు సమర్పిస్తున్న గిరిజన మహిళలు

కోదాడ : పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో బోడిగుట్టపై నిర్మించిన లింగమంతుల దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుట్టపై ఏర్పాటు చేసిన యాగశాలలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయంలో జరుగుతున్న ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్‌లతో కలిసి ఆయన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయల కమిటీ కోరింది.

బొడ్రాయి, ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

మఠంపల్లి : మండలంలోని బోడబండ తండాలో గిరిజనులు సోమవారం సీత్లాపరమేశ్వరీ, బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు గ్రామదేవతల ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంగారాబేరీలు మోగిస్తూ గిరిజనులు యాటపోతులతో నృత్యాలు చేస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని భారీగా తరలివచ్చి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, వార్డుసభ్యులు కోటమ్మ, మంగ్లా, పులిసింగ్, బోడ్కా, బాబు, కిషన్, లాలు, పురోహితులు లక్ష్మీనారాయణశర్మ, శ్రీరామయ్యశర్మ, అధికసంఖ్యలో గిరిజన మహిళలు, పాల్గొన్నారు.

జూలకంటి పులిందర్‌రెడ్డికి నివాళి



నర్సింహులగూడెంలో పులిందర్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కార్యకర్తలు

మునగాల : నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులిందర్‌రెడ్డి ఆశయసాధనకు పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని సీపీఎం డివిజన్ నాయకుడు రాపోలు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నర్సింహులగూడెంలో పులిందర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. మొదటగా పులిందర్‌రెడ్డి స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, శాఖా కార్యదర్శులు నందిపాటి శ్రీరాములు, మారం వెంకటరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు రేణుక, పార్టీ నాయకులు పిడమర్తి అబ్రహం , వీరస్వామి, సత్యనారాయణ, రమేష్, వెంకన్న, రమేష్, భగత్‌సింగ్, వీరబాబు, నాగరాజు, నారాయణ, కరుణాకర్‌రెడ్డి, వీరబాబు, నాగయ్య నర్సయ్య, సోమయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెం : సీపీఎం నాయకుడు జూలకంటి పులిందర్‌రెడ్డి పదో వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్‌ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కాసాని కిషోర్, బృందావనపురం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, వీరస్వామి, ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునగాల: డీవైఎఫ్ఐ డివిజన్ నాయకుడు నర్సింహుల గూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులిందర్‌రెడ్డి పదో వర్ధంతి సందర్భంగా మంగళవారం సీపీఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు , షేక్ సైదా, డి.స్టాలిన్ రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకొట్ల కృష్ణయ్య (32) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. తన ఇంటర్మీడియట్ స్నేహితులు సోమవారం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని కృష్ణయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ సీఐ ఎం. దశరథ, పిడమర్తి దశరథ, స్వేరో బోయిళ్ల వెంకట్, రాజ్ కుమార్, దానయ్య, రమేష్, సత్యం, శ్రీనివాస్, సుధాకర్, యాదగిరి పాల్గొన్నారు.

అనంతగిరి : మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన చెన్నకేశవ సైదులు కుటుంబానికి గ్రామస్తులు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు సైదులు పెద్దకర్మ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, భిక్షం ఉన్నారు.